# రానున్న సంక్రాంతి నాటికి అర్హులకు టిడ్కో గృహాలు అందజేయనున్న రాష్ట్ర ప్రభుత్వం



- మెప్మా పి.డి ఎఫ్రాఈము.జలా



**ఐ ఎన్ బి టైమ్స్, నాయుడుపేట, నవంబర్ 29 :**
నాయుడుపేట పట్టణ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలో నిర్మించిన గృహాలకు రానున్న సంక్రాంతి నాటికి లబ్ధిదారులకు అందజేయనున్నట్లు మెప్మా పిడి ఎఫ్రాఈము. జాల తెలిపారు దీనికోసం " ఈజీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కంపెనీ ద్వారా రుణమేళా సదుపాయం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శనివారం ఆయన నాయుడుపేట పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవనంలో లబ్ధిదారుల డాక్యుమెంట్స్ పరిశీలనతోపాటు, ఫైనాన్స్ కంపెనీ ద్వారా ఇంటి పై రుణ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న గృహ సముదాయాలను బట్టి రుణాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.430 చదరపు అడుగుల విస్తీర్ణం గల డబల్ బెడ్ రూమ్ నిర్మాణానికి 3 లక్షల65 వేలు, 365 చదరపు అడుగుల నిర్మాణానికి 3.15 వేలు రుణం మంజూరు చేయడం జరిగిందన్నారు. 500 రూపాయలు కట్టిన లబ్ధిదారులకు మాత్రం ఉచిత గృహం కేటాయించడం జరుగుతుందని వివరించారు. నాయుడుపేట పట్టణ పరిధిలో నిర్మించిన టిట్కో గృహాలు 2064 గృహ సముదాయాలు. రానున్న సంక్రాంతి పండుగ నాటికి లబ్ధిదారులకు అప్పగించే ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిందని తెలియజేశారు. రుణం తీసుకున్న లబ్ధిదారులకు రెండు దశల్లో 12.4%, 11% వడ్డీతో ఈ ఎం ఐ విధానంలో చెల్లించాలని అన్నారు. లబ్ధిదారులకు ఏవైనా అనుమానాలు ఉంటే నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ని కలిసి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. ఏ కార్యక్రమంలో వందలాది మంది లబ్ధిదారులు రుణమేళా కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట కమిషనర్ ఫజులుల్లా,డిస్టిక్ కో- ఆర్డినేటర్ ముషీర్ అహ్మద్, మెప్మా ఐ వి స్పెషలిస్ట్ రమణ, సీఎం ఎన్ సురేంద్ర నాయుడుపేట పట్టణ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయడానికి జిల్లా అధికారులు సహకరించాలి



- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**ఐ ఎన్ బి టైమ్స్, సూళ్లూరుపేట ప్రతినిధి, నవంబర్ 29 :**
నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పరిష్కారం కాక నిలచిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శనివారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా విజిలెన్స్%d% మానిటరింగ్ కమిటీ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులను కోరారు. ప్రతిపాదనలు చేపట్టిన రోడ్లు, నీటి వనరుల నిర్మాణం, ఆరోగ్యం, విద్య, సాగునీరు వంటి శాఖలపై అమలు చేయాల్సిన పనులను త్వరగా పూర్తి చేసేందుకు సహకారం అందించాలని ఈ సమావేశంలో ప్రస్తావించారు. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్ధవంతంగా ప్రజలకు చేరవ చేసినప్పుడే ప్రభుత్వానికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి, శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, ఆదిమూలం, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు తాసిల్దార్లు హాజరయ్యారు.

# గ్రామ సర్పంచిగా అవకాశం ఇవ్వండి

## గ్రామానికి సేవకునిగా నేనుంటా



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 29(ఐ ఎన్ బి టైమ్స్)**
స్థానిక ఎన్నికల్లో యువకులు ఉత్సాహం చూపిస్తున్నారు యాచారం మండల పరిధిలోని కురిమిద్ద గ్రామపంచాయతీ ఎన్నికల్లో మధు అనే యువకుడు పోటీకి ఆసక్తి చూపుతున్నారు. గ్రామంలో సర్పంచ్ గా నన్ను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పదం లో ముందుకు నడిపిస్తానని అన్నారు. అభివృద్ధి కోసం నిజాయితీతో పని చేయడం తన ధ్యేయం అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 100% రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. అభివృద్ధి చేసేదే నాయకుడు, ప్రజల పక్షాన నిలబడేదే నాయకుడు. అలాంటి నాయకుని ఎన్నుకునే బాధ్యత ఓటర్లదే అని అన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

## మంచాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రావుల శివ కుమార్, కావలి దత్తాత్రేయ




**ఇబ్రహీంపట్నం,నవంబర్ 29(ఐ ఎన్ బి టైమ్స్ )**
మంచాల మండలంలోని ఎంపి యుపిఎస్ నోముల పాఠశాలలో నిర్వహించిన తపస్ మండల సమావేశంలో మంచాల మండల శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రావుల శివ కుమార్, కావలి దత్తాత్రేయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పరిష్కారానికి తపస్ కృషి చేస్తుందని అదేవిధంగా టెట్ సమస్యను ఎన్ సి టి ఈ అధికారుల దృష్టికి మరియు తెలంగాణ ఎంపీల ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, తపస్ మండల గౌరవ అధ్యక్షులు యాదగిరి , ఆరుట్ల కాంప్లెక్స్ కన్వీనర్ రావుల వెంకటేష్ , తపస్ మండల గురుకుల వింగ్ కన్వీనర్ జంగయ్య , గురుకుల వింగ్ కో కన్వీనర్ రావుల మల్లేష్ , ఉపాధ్యాయులు ఐలయ్య , మహేష్ గౌడ్, కుమార్, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తంటకొండ దేవస్థానం ఈవోగా చల్లా ఉదయబాబు నాయుడు...

**ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, నవంబర్ 29....**
గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెలసిన కలియుగ దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన ఈవో గా చల్లా ఉదయ్ బాబు నాయుడు నియమితుల య్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు



స్వీకరించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపరంగా కలిశారు. గోకవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈవోతో పాటు చైర్మన్ అచ్చన్న దొర, వేద పండితులు ఎమ్మెల్యేకు సాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఈవో ఉదయ బాబు నాయుడు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన తంటికొండ దేవస్థానానికి ఈవోగా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గర్వంగా ఉందని, ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సారధ్యంలో తంటికొండ దేవస్థానంను మరింత అభివృద్ధి చేస్తామని ఈవో ఉదయ బాబు నాయుడు తెలిపారు.

